క్లుప్తంగా

జాతర పోస్టర్ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

కాసిపేట: మండలంలోని దేవాపూర్‌లో ఓరియంట్ సిమెంట్ కంపెనీ గేటు ఎదుట ఆదివాసీ నాయక్‌పోడ్ సేవాసంఘం ఆధ్వర్యంలో ఎంపీపీ రోడ్డ లక్ష్మి, ఓరియంట్ అధికారులతో కలిసి మంగళవారం గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించారు. 23, 24, 25తేదీల్లో నిర్వహించే జాతరకు మండలంలోని ఆదివాసీలు, అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఓసీసీ పర్సనల్ మేనేజర్ కులకర్ణి, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, నాయక్‌పోడ్ సేవాసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొమ్ముల బాపు, ఆలయ కమిటీ చైర్మన్ రోడ్డ రమేష్, మాజీ సర్పంచ్ ఆడ జంగు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కలెక్టర్ పర్యటన



మొక్కలు పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

దండేపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశా రు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఆరోగ్యకేంద్రం వైద్యుడు సతీష్ లీవ్‌లో ఉండటంతో, డీఎంహెచ్‌వోకు ఫోన్‌చేసి, డాక్టర్ లీవ్‌లో ఉన్నది, వాస్తవమా కాదా తెలుసుకున్నారు. అనంతరం కర్ణపేట, నెల్కివెంకటాపూర్, కన్నెపల్లి, గూడెం గ్రామాలను సందర్శించి, గ్రామాల్లో ఏర్పా టు చేసిన నర్సరీలను పరిశీలించారు. నర్సరీల్లో ఏయే మొక్కలు పెంచుతున్నా రు. మొక్కల పెంపకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటా న్నారు అనే విషయాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. వేసవి సమీపిస్తున్నందునా, మొక్కలు ఎండిపోకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్లు పరిశీలించారు. డీఆర్‌డీవో కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో దుర్గదాస్, పంచాయతీ కార్యదర్శులు సునీత, సుష్మ, సునంద, నాగరాజు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

మంచిర్యాలటౌన్: పట్టణంలోని గోదావరి నది తీరంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేశ్ పరిశీలించారు. మరుగుదొడ్ల పనులు పూర్తికాగా, స్నానపు గదులు పూర్తికాక పోవడంతో, మంగళవారం సాయంత్రంలోపు పూర్తి చేయాలని, బుధవారం భక్తులు జాతరకు పెద్ద ఎత్తున తరలి రానుండడంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

నేడు బెల్లంపల్లిలో కరెంట్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డిస్కం పట్టణ ఏఈ బొంకూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ బెల్లంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు తె లిపారు. ఈ కారణంగా బజారు ఏరియాలోని రోడ్ నంబర్ 2, 3, 4, కన్నాల బస్తీ, పోస్టాఫీసు బస్తీ, గ్రౌండ్ బస్తీ, పెద్దనపల్లి, కాల్‌టెక్స్, గాంధీనగర్, గంగారాం నగర్, టేకుల బస్తీ ఏరియాలలో ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ విని యోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా వీడ్కోలు వేడుక

మందమర్రిరూరల్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మంగళవారం పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు వేడుక ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు, పదో తరగతి విద్యార్థులు ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

‘ప్రొటోకాల్ ఉల్లంఘించడం సరికాదు’

బెల్లంపల్లి: ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు అభివృద్ధి పనులకు భూమిపూజలు చేసి ప్రొటోకాల్‌ను విస్మరించడం సరికాదని బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

ఉపాధి కూలీలు ఇన్సూరెన్స్ చేసుకోవాలి

మందమర్రిరూరల్: మండలంలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ ఇన్సూరెన్స్ చేసుకోని కూలీలంతా దగ్గరలోని మీ సేవా కేంద్రంలో తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని మంగళవారం ఎంపీడీవో రాజేశ్వర్ సూచించారు. మండలంలోని పొన్నారం పరిధిలోని ఉపాధి హామీ పథకం కూలీలు చేస్తున్న పని స్థలం వద్దకు వెళ్లి పనులను పరిశీలించారు.

శిథిలావస్థలో భవనాలు..!



భీమారం: సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) భీమారం వద్ద ఏర్పాటు చేసిన పండ్లమొక్కల నర్సరీలో నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరాయి. 1985లో ఏర్పాటు చేసిన నర్సరీలో కార్యాలయాలతోపాటు సిబ్బంది నివసించేందుకు భవనాలు నిర్మించారు. అయితే పదేళ్ల నుంచి నర్సరీలో మొక్కలు పెంచేందుకు ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడంతో, నర్సరీ కళాహీనంగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని వేరే చోటుకు బదిలీ చేశారు. దీంతో కార్యాలయాల నిర్వహణతో పాటు సిబ్బంది ఎవరూ లేకపోవడంతో భవనాలు కూలిపోయే స్థితికి చేరుకున్నాయి. ఈ విషయంలో ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకొని నర్సరీలోని భవనాలకు మరమ్మతు చేపించి నర్సరీకి పూర్వవైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా గీతా హవన యజ్ఞం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఆర్కే 8 కాలనీలోని గీతా ప్రశాంతి నిలయంలో గీతా హవన యజ్ఞాలను ఘనంగా జరిగింది. ప్రశాంతి నిలయం 32వ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం గీతా సత్సంగం ఆధ్వర్యంలో ఈ యజ్ఞాలను నిర్వహించారు. సత్సంగం గురూజీ దాసరి రాజేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ డీడీ ప్రసాద్, కార్యదర్శి మనోహర్, సభ్యులు టీ.సమ్మయ్య, ఆర్.మల్లేశ్, ఏ.ఆనందం, రాంబాబు, కే.లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శి ఎం.సారయ్య పాల్గొన్నారు.



యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా నరదోష కాళభైరవ హోమం



హోమంలో పాల్గొన్న బాచుపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి

కోటపల్లి: మండలంలోని పార్‌పల్లి భైరవక్షేత్రంలో నరదోష కాళభైరవ హోమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ఘనంగా నిర్వహించారు. శృంగేరి శారదపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో పులి సీతారాం శర్మ ఆధ్వర్యంలో నరదోషా కాళభైరవ హోమం నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్చరణల మధ్య హోమగుండంలో నవధాన్యాలతో హోమం నిర్వహించగా, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. యాగానికి చెన్నూర్, కోటపల్లి మండలాల నుంచే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల నుంచి భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు. హోమం అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

విషపు మొక్క.. కోనోకార్పస్!

- పనికిరాని మొక్కగా తేల్చిన పర్యావరణ వేత్తలు
- మనుషుల్లో శ్వాసకోశ వ్యాధుల ముప్పు
- పశువులు, పక్షులకు సైతం అనర్థమే..
- పట్టణంలోని డివైడర్లపై ఇష్టారీతిన పెంపకం
- నిర్మూలనకు చర్యలు తీసుకోని అధికార యంత్రాంగం



డివైడర్లపై ఏపుగా పెరిగిన కోనోకార్పస్ మొక్కలు

చెన్నూర్: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రభుత్వం హరితహారంలో భాగంగా పట్టణ, పల్లెలలో మొక్కలు నాటారు. మొక్కల పెంపకంతో మానవళితో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుంది. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అయితే అన్ని రకాల చెట్లు మేలు చేస్తాయి అనుకుంటే పొరపాటే. కొన్ని రకాల మొక్కలతో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు విద్యావేత్తలు అంటున్నారు.

పట్టణాల అందం కోసం..

పట్టణాలు అందంగా కన్పించాలనే ఉద్దేశంతో ఈ మధ్య కాలంలో మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్లపై వివిధ రకాల మొక్కలు పెంచుతున్నారు. మొక్కల పెంపకంతో పచ్చదనం వెల్లివిరుస్తుంది. కానీ అందం కోసం చూస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదకరమైన మొక్కలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

కోనో కార్పస్...

కోనో కార్పస్ అనే మొక్క తక్కువ సమయంలోనే ఏపుగా పెరుగుతుంది. ఈ మొక్కలను చెన్నూర్ మున్సిపాలిటీలో నిర్మించిన డివైడర్లపై పెట్టారు. కొన్ని నెలల్లోనే చెట్లు ఏపుగా పెరిగి ఆహ్లాదకరంగా కన్పిస్తున్నాయి. ఈ మొక్కలు మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ నుంచి జలాల్ పెట్రోల్ బంక్ వరకు పచ్చదనాన్ని పంచుతున్నాయి. ఈ మొక్కల నుంచి వెలుబడే గాలి పీలిస్తే శ్వాస కోశవ్యాధులు సంభవించే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనో కార్పస్ మొక్కలతో ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని పలువురు సైన్స్ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

పశువులు, పక్షులకు ముప్పే..

కోనో కార్పస్ మొక్క ఆకులను పశువులు తింటే జీర్ణకోశ వ్యాధులతో మృతి చెందే అవకాశం ఉంటుంది. కోనో కార్పస్ పుష్పాలు, పండ్లు తింటే పక్షులు పెట్టే గుండ్ల పరిమాణం తగ్గుముఖం పడుతుంది. దీంతో పక్షులు అంతరించే ప్రమాదం ఉంది.

మొక్కలను తొలగించాలి..

మొక్కలు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే విధంగా ఉండాలి. కోనో కార్పస్ మొక్కలతో ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇలాంటి మొక్కలను పట్టణంలో పెంచడం దారుణం. జిల్లా ఉన్నతాధికారులు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, మొక్కలను తొలగించేలా చర్యలు చేపట్టాలి.

\- మామిడి అక్షిత, పీజీ విద్యార్థిని

పనికి రాని మొక్క...

కోనో కార్పస్ మొక్క వేరు నుంచి కండం, పత్రాలు, పుష్పాలు, పండ్లు ఏవీ పనికి వచ్చేవి కాదు. ఈ మొక్కల ఆకులు, పండ్లు తింటే పశువులు, పక్షులకు ముప్పు కలుగుతుంది. గాలితో చిన్న పిల్లలకు చర్మవ్యాధులు, శ్వాస సంబంధిత వ్యాధులు సంబవించే అవకాశం ఉంది.

\- మహేందర్, బాటనీ లెక్చరర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు...

చెన్నూర్ మున్సిపాలిటీలో కోనో కార్పస్ మొక్కలను ప్రభుత్వ ఆదేశాల మేరకు డివైడర్లపై ఏర్పాటు చేశాం. ప్రభుత్వం నుంచి మొక్కలను తొలగించాలని ఆదేశాలు వస్తే తొలగిస్తాం.

\- గంగాధర్, మున్సిపల్ కమిషనర్, చెన్నూర్

ఘనంగా ఫేర్‌వెల్ డే

లక్సెట్టిపేట: స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం ఫేర్‌వెల్ డే వేడుకలను జరుపుకున్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు చెబుతూ సంబురాలు చేసుకున్నారు. డ్యాన్స్‌లు చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డైరెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, సాగర్, నరేష్, రామన్న, వంశీ, మహేందర్ పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్



తల్లిదండ్రులకు జ్ఞాపిక అందజేస్తున్న విద్యార్థి

మంచిర్యాలఅర్బన్: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో మంగళవారం ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. తల్లిదండ్రులకు పిల్లలు పాదపూజ చేశారు. జ్ఞాపికలు అందజేశారు. తల్లిదండ్రులను గౌరవించటం, భాందవ్యాలను గుర్తించేందుకు కార్యక్రమం చేపట్టామని ప్రిన్సిపాల్ జోబిన్ తెలిపారు. కో–ఆర్డినేటర్ శివకోటేశ్వరావు, ఇన్‌చార్జీలు, జోనల్ పీఈటీ రాజేందర్, విలాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



కోటపల్లిలో విద్యార్థులకు అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న ఎంఈవో

నెన్నెల: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చదవాలని ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నెన్నెల రైతు వేదికలో మండలంలోని 10విద్యార్థులకు మంగళవారం వార్షిక పరీక్షలపై అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందిన ప్రేరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలల నుంచి 187మంది విద్యార్థులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రకాష్‌రావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, చేతన, హరిప్రసాద్, కృష్ణ, కుమా ర్, చంద్రవాస్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉన్నత లక్ష్యమే విజయానికి పునాది’

కోటపల్లి: ఉన్నత లక్ష్యమే విజయానికి పునాది అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీహరి అన్నారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని కోటపల్లి మండలకేంద్రంలో కోటపల్లి, వేమనపల్లి మండలాల కేజీబీవీ, మోడల్‌స్కూల్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పది పరీక్షల సంసిద్ధతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేఖా, జిల్లా విద్యాశాఖ సె క్టోరల్ అధికారి చౌదరి, డీసీఈబీ సెక్రటరీ భీమారా వు, ఎంఈవో తిరుపతిరెడ్డి, వేమనపల్లి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్, బాపురావు, పాఠశాల హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

తాండూర్: మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మండలంలోని మాదారం టౌన్‌షిప్, రాజీవ్ నగర్, తాండూర్, రేచిని, బోయపల్లి గ్రామాల్లో మంగళవారం పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యేకు పలువురు వినతులు వెలడించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ శంకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మురళీధర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఈసా, సింగిల్ విండో డైరెక్టర్లు తిరుపతి, రత్నాకర్ రావు, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 25మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. సుమంగళి ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

సొంతింటి కోసం స్థల పరిశీలన

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సొంతింటి నిర్మాణం కోసం మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఎన్నికల్లో గెలిపిస్తే బెల్లంపల్లిలో ఇల్లు కట్టుకుని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని ప్రజలకిచ్చిన హామీ ప్రకారంగా వినోద్ ఎట్టకేలకు అనువైన ఇంటి స్థలం కోసం వాకబు చేశారు. కాల్ టెక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న ఫ్లాట్‌ను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు.

ప్రభుత్వ విప్‌కు పరామర్శ

మంచిర్యాలటౌన్: సికింద్రాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పాఠశాలల్లో నమూనా జెడ్పీ సమావేశం



జైపూర్: నమూనా జెడ్పీ సమావేశంలో విద్యార్థులు

కాసిపేట/జైపూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం సబ్బెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జైపూర్ మండలంలోని కుందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కాసిపేట తెలంగాణ మోడల్‌స్కూల్ అండ్ కాలేజీలో మంగళవారం మేడారం జాతరను పురస్కరించుకుని వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యల గురించి నమూనా జిల్లా పరిషత్ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారులుగా, అధికారులుగా, అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులుగా, మీడియా వ్యక్తులుగా విద్యార్థులు వ్యవహరిస్తూ నమూనా జెడ్పీ సమావేశం నిర్వహించారు. సమ్మక్క జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాటు చేయాల్సిన కనీస వసతులు, మంచినీటి సరఫరా, రవాణా, వైద్యం, పోలీస్ భద్రతా వ్యవస్థ, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, దేవాదాయ శాఖా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సిన పనులపై సమగ్రంగా సమీక్షించారు. జాతరను పర్యావరణ హితంగా, ప్లాస్టిక్ రహితంగా జరుపుకోవాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తహసీల్దార్ సతీశ్‌కుమార్ అన్నారు. గుడిపేట శివారులోని ఓ ప్రభుత్వ భూమి చుట్టూ మంగళవారం ఫెన్సింగ్ వేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. కొంతమంది ప్రభుత్వ భూములను ఆక్రమించే క్రమంలో చదును చేస్తూ కబ్జా చేయాలని చూస్తే ఇబ్బందులు తప్పవన్నారు. గుర్తించిన ప్రభుత్వ భూములకు కంచెలు ఏర్పాటు చేసి రక్షణ చేపడుతామన్నారు. ఈ భూములను ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ నిమిత్తం ఉపయోగంలోకి తీసుకువచ్చేలా చూస్తామన్నారు.

సంక్షిప్త వార్తలు

జాతీయ రహదారిపై బారికేడ్లు ఏర్పాటు

భీమారం: మంచిర్యాల–చెన్నూరు జాతీయరహదారిపై మేడారం జాతర సందర్భంగా వాహనాల రాకపోకలు పెరిగిన కారణంగా మంగళవారం ఎస్సై రాములు రోడ్డు ప్రమాదాలు జరగకుండా బారికేడ్లని ఏర్పాటు చేయించారు. మేడారం జాతరకు వందలాది వాహనాలు వెళ్తుండటంతో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

యువత చెడు మార్గంలో వెళ్లొద్దు

భీమారం: గ్రామాల్లో నివసిస్తున్న యువత చెడు మార్గం వైపు వెళ్లొద్దని ఎస్సై రాములు కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. రాష్ డ్రైవింగ్ చేస్తే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఊరచెరువు ఆక్రమణలు తొలగించాలని వినతి

భీమారం: స్థానిక బస్టాప్ సమీపంలో గల ఊరచెరువు ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌కుమార్ మంగళవారం తహసీల్దార్ సదానందంకు వినతిపత్రం అందజేశారు. ఆక్రమణలు తొలగించి ప్రయాణికులకు సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.

నేడు సత్యదేవుడి కల్యాణం

దండేపల్లి: గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గోధూళిక సుముహూర్తాన శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి కల్యాణాన్ని వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో వైభవోపేతంగా నిర్వహించనున్నారు. గుట్టపైన ప్రధాన ఆలయం పక్కన స్వామివారి కల్యాణానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులు అధికసంఖ్యలో రావాలని ఆలయ ఈవో శ్రీనివాస్, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు రఘుస్వామి, సంపత్‌స్వామి, రెనవేషన్ కమిటీ కోరింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సప్తాహ భజనలు కొనసాగాయి.

‘సీవోఈ’ ఫలితాల్లో సత్తా

బెల్లంపల్లి: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీవోఈ) కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి నిర్వహించిన సీవోఈ–సెట్ ప్రవేశ పరీక్షలో బెల్లంపల్లి సీవోఈ గురుకుల విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. పదో తరగతి చదువుతున్న 73మంది విద్యార్థులు ఈనెల 4న జరిగిన సీవోఈ సెట్ ప్రవేశ పరీక్ష రాయగా వీరిలో 53 మంది మొదటి దశ పరీక్షల్లో నెగ్గారు. వీరికి మరో విడత పరీక్ష నిర్వహిస్తారు. ఆ పరీక్షల్లో ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీవోఈ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తారు. రెండో విడత ప్రవేశ పరీక్ష ఈనెల 25న జరగనుంది. తొలి విడత పరీక్షలో అత్యధికమంది విద్యార్థులు ప్రతిభ చాటడంతో ప్రిన్సిపాల్ సైదులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్థిక సాయం

జన్నారం: మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు బొజ్జోజుల సుధాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, కిష్టాపూర్ గ్రామ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మంగళవారం రూ.55,000 ఆర్థిక సాయం అందజేశారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు సత్కారం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

మంచిర్యాలటౌన్: మంచిర్యాల జిల్లా ప్రజాపరిషత్ సీఈవోగా పనిచేసిన కే.నరేందర్ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాకు వెళ్లగా, మరికొందరు అధికారులు సైతం బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన అధికారులను మంగళవారం సాయంత్రం జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఘనంగా సత్కరించారు. బదిలీపై వెళ్లిన డీఆర్డీవోగా పనిచేసిన శేషాద్రితో పాటు, ఎంపీడీవోలందరిని సన్మానించగా, ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గణపతి, డీపీవో వెంకటేశ్వర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా వేమనపల్లి మండల సమావేశం

వేమనపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మందకొడిగా కొనసాగింది. ప్రాధాన్యం కలిగిన పలు శాఖల అధికారులు సభకు హాజరుకాలేదు. వ్యవసాయ శాఖ, ఉపాధిహామీ, విద్యాశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పశుసంవర్ధకశాఖ, వైద్య, ఇరిగేషన్, ఐసీడీఎస్, ఐకేపీ శాఖలు తమ నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ కోలి స్వర్ణలత మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ లక్ష్మయ్యను అధికారులు సన్మానించారు. సమావేశంలో ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గణపతి, ఎంపీటీసీ చంద్రకళ, ప్రత్యేకాధికారులు బాపురావు, తహసీల్దార్ రమేష్, వైద్యాధికారి రాజేష్, ఏఈపీఆర్ శ్రీధర్, ఏఓ వీరన్న, ఏపీఎం ఉమారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ, ట్రాన్స్‌కో ఏఈ దీక్షిత్, ఏపీఓ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.